प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

**संचार विभाग**, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

**తేది :** 08/01/2024

**ది హాలోల్ పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్, పంచమహల్ గుజరాత్ పై భారతీయ రిజర్వు బ్యాంకు ఆర్థిక జరిమానా ( పెనాల్టీ ) విధింపు**

పట్టణ సహకార బ్యాంకుల లో తమ డైరెక్టర్లకు ఇవ్వదలచిన రుణాల విషయములోను , డైరెక్టర్లు హామీదారులుగా/ ష్యూరిటి దారులుగా వున్నప్పుడు పాటించవలసిన నిబంధనలను ఉల్లంఘించి నందులకు,మరియు వారికి వారి బంధువులకు లాభము చేకుర్చే సంస్థలకు/కంపెనీలకు రుణాలు ఇచ్చేటప్పుడు, “తమ డైరెక్టర్లకు ఇవ్వదలచిన రుణాల విషయములోను , డైరెక్టర్లు హామీదారులుగా/ ష్యూరిటి దారులుగా వున్నప్పుడు పాటించవలసిన నిబంధనలు-వివరణ,”మరియు పట్టణ సహకార బ్యాంకులు తమ డిపాజిట్లను ఇతర బ్యాంకులలో పెట్టేటప్పుడు, భారతీయ రిజర్వు బ్యాంకు, “సహకార బ్యాంకులు – డిపాజిట్లు వడ్డీరేట్లు,ఆదేశాలు - 2016” అనే అంశాల మీద ఇచ్చిన నిబంధనలను ఉల్లంఘించి నందుకున్నా ది హాలోల్ పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్, పంచమహల్ గుజరాత్ పై భారతీయ రిజర్వు బ్యాంకు తమ ఉత్తర్వు తేది 14డిసెంబర్ ,2023 ద్వారా ఆర్థిక రు.2.00 లక్షలు ( అక్షరాల రెండు లక్షల రూపాయలు మాత్రమె ) ఆర్థిక జరిమానా ( పెనాల్టీ ) విధించింది బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)( ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది చట్టబద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరుబ్యాంకు తమఖాతాదారులతో చేసుకున్న

ఒప్పందాలు లేదా లావాదే వీల ప్రామాణికతలకు సంబంధించినది కాదు . నేపథ్యము ఈ బ్యాంకు యొక్క 31-03-2022 తేది నాటి ఆర్థిక పరిస్థితి ప్రామాణికముగా రిజర్వు బ్యాంకు వారు చట్ట బద్ధ తనిఖీ నిర్వహించారు .ఆ తనిఖీ నివేదికను,ముప్పు(రిస్క్) అంచనాల నివేదిక మరియు తత్సంబంధిత పత్రములను పరిశీలించిన మీదట బహిర్గతమైన అంశాలు.i)బ్యాంకు డైరెక్టర్ బంధువు హామీ పై ఋణము మంజూరు చేయుట ii)వివేచనతో నిర్ణయింపబడిన అంతర బ్యాంకుల కౌంటర్ పార్టీ బహిర్గత పరిమితిని ఉల్లంఘించుట iii) కాల పరిమితి ముగిసిన డిపాజిట్లకు, కాలపరిమితి ముగిసిన నాటినుండి డిపాజిట్ చెల్లించే నాటి వరకు అనుమతించబడే వడ్డీ రేటు ప్రకారము వడ్డీ చెల్లించక పోవుట. తదనుగుణంగా,పైన పొందుపరచిన అవకతవకలు జరిగినందులకు గాను, భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలు పాటించనందులకుగాను ఈ బ్యాంకుపై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వ వలసినదిగా బ్యాంకు కు నోటీసు ఇవ్వడమైనది. ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్న మీదట,రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘున జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక పరమైన జరిమానాను విధించడమైనది.

యోగేష్ దయాళ్

చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన 2023-2024/1633